క్లుప్తంగా

కులమతాలకు అతీతంగా పీర్ల పండగ



పీర్లకు దట్టీలను సమర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

పెద్దశంకరంపేట(మెదక్): కులమతాలకు అతీతంగా మండల వ్యాప్తంగా పీర్ల పండగ సందడి నెలకొంది. పెద్దశంకరంపేట, జూకల్, ఉత్తులూర్, రామోజిపల్లి, వీరోజీపల్లి, మల్కాపూర్ తదితర గ్రామాల్లో ప్రజలు పీర్ల వద్ద పూజలు నిర్వహించారు. శుక్రవారం పేటలోని పెద్ద లాల్‌సాబ్ పీర్లకు కేంద్ర ఎఫ్‌సీఐ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ దట్టీలను సమర్పించారు. కార్యక్రమంలో సుల్తాన్, ఆహ్మద్, గౌస్, గంగాధర్‌గౌడ్, భూమేశ్వర్‌గౌడ్, మహంకాళి కృష్ణమూర్తి తదితరులున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో మొహర్రం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

108 వాహనాలను అందుబాటులోకి తేవాలి

అల్లాదుర్గం(మెదక్): 108 వాహనాలు పాత పడ్డాయని వాటిని తరలించి మూడు నెలలు గడుస్తోంది. ఇంతవరకు అధికారులు కొత్తవి ఏర్పాటు చేయలేదు. దీంతో క్షతగాత్రులు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారు. అల్లాదుర్గం, పెద్దశంకరంపేట మండలాల గ్రామాలు 161 జాతీయ రహదారికి ఆనుకొని ఉన్నాయి. మండలంలోని గడిపెద్దాపూర్ నుంచి రాంపూర్ గ్రామ శివారు వరకు గల 161 రహదారిపై నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతుంటాయి. దీంతో మండల కేంద్రంలోని 108 వాహనం ఎంతో మంది ప్రాణాలను కాపడింది. ప్రస్తుతం మూడు నెలలుగా వాహనం అందుబాటు లేక చాలా మంది గర్భిణులు సరైన సమయంలో ఆస్పత్రులకు వెళ్లలేకపోతున్నారు. అధికారులు స్పందించి కొత్త వాహనాలను అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

ఎంపీ దిష్టిబొమ్మ దహనం

నర్సాపూర్: బీజేపీకి చెందిన ఎంపీ సోయం బాపురావు దిష్టిబొమ్మను గిరిజన సంఘం నాయకులు శుక్రవారం పట్టణంలోని చౌరస్తాలో దహనం చేశారు. ఎస్టీ రిజర్వేషన్‌ల నుంచి లంబాడీలను తొలగించాలని ఎంపీ వ్యాఖ్యానించడాన్ని గిరిజన సంఘం నాయకులు రమేశ్‌నాయక్, అమర్‌సింగ్ తీవ్రంగా ఖండించారు. గిరిజన సంఘం నాయకులు సామ్యానాయక్, శివాజీ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ బాపురావు దిష్టిబొమ్మను దహనం చేసిన వారిలో బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, హరిచంద్‌తండా సర్పంచ్ లక్ష్యనాయక్, రాయిలపూర్ మాజీ సర్పంచ్ దేవుల, సుధాకర్, నవీన్‌నాయక్ భిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ప్రవాహానికి రోడ్డు ధ్వంసం



ధ్వంసమైన చల్మెడ - నిజాంపేట బీటీ రోడ్డు

నిజాంపేట(మెదక్): వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రం నుంచి చల్మెడ గ్రామానికి వెళ్లే బ్రిడ్జి వద్ద బీటీ రోడ్డు ధ్వంసమైంది. అధికారులు స్పందించి బీటీ రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరారు.

సివిల్ సప్లై గోదాం తనిఖీ

తూప్రాన్: మండలంలోని సివిల్ సప్లై గోదాంను మండల ప్రత్యేకాధికారి, మైనింగ్ ఏడీ జయరాజ్, ఆర్డీఓ జైచంద్రరెడ్డి, తహసీల్దార్ జ్ఞానజ్యోతి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంకు వచ్చిన బియ్యం నిల్వ, రికార్డులను పరిశీలించారు. ఎలాంటి అవకతవకలు జరుగకుండ జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

ఆర్థికసాయం అందజేత

హవేళీఘనపూర్: మండల కేంద్రం హవేళీఘనపూర్‌కు చెందిన కడమంచి నర్సింలు(19)గురువారం మృతి చెందిన విషయం తెల్సిందే. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దశదినకర్మ ఖర్చుల కోసం శుక్రవారం రూ.25వేల నగదును మైనంపల్లి సోషల్ సర్వీస్ సభ్యులు అందజేశారు. పాపన్నపేట మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, అనీల్, పవన్‌కుమార్, సుభాష్‌చంద్రబోస్, ఎంఎస్‌ఎస్‌ఓ సభ్యులు శ్రీకాంత్, సాయిదీప్, అంజత్, రాము, నర్సింలు ఉన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గోమారం గ్రామానికి చెందిన నర్సింగరావుగౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా పరామర్శించి ఆర్థికసాయం చేశారు.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): దొంతిలో బాధితులకు నిత్యావసర సరుకులు అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: పట్టణంలోని రాయరావు చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. చెరువు రెండు రోజులుగా అలుగులు పారడంతో ఆయన శుక్రవారం పలువురు నాయకులు, అధికారులతో కలిసి గంగమ్మ, కట్టమైసమ్మకు పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ పట్టణం హైదరాబాద్‌కు చేరువలో ఉన్నందున చెరువులో బోటింగ్ సదుపాయం కల్పించి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, నాయకులు, చంద్రాగౌడ్, శేఖర్, కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, రాంచందర్, నగేశ్, నవీన్‌రావు, సాగర్, ఆంజనేయులుగౌడ్, నాగరాజుగౌడ్, జగదీశ్వర్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

శివ్వంపేట(నర్సాపూర్): కురుస్తున్న వర్షాలతో ఇళ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దొంతి, సీతారం పంచాయతీల్లో కూలిన ఇళ్లను పరిశీలించారు. సీతారం తండాలో పలు సమస్యలను తండా వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇండ్లు పూర్తిగా కూలిపోయిన వారికి నూతన ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, సర్పంచ్‌లు ఫణిశశాంక్‌శర్మ, సోనిరవినాయక్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

దాతల సహాయం గొప్పది

ఇండ్లు కూలిపోయిన బాధితులకు దాతలు అందిస్తున్న సహాయం గొప్పదని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో ఇండ్లు, గుడిసెలు కూలిపోయిన బాధితులకు ఎమ్మెల్యే నిత్యావసర సరుకులు, బ్లాంకెట్స్ అందజేశారు. 20 బాధిత కుటుంబాలకు అందజేసినట్లు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కార్యదర్శి సుభాష్‌చంద్రబోస్, శ్రీనివాస్‌శర్మ, యాదగిరి ఉన్నారు.

నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి



నీటిని ఖాళీ చేయిస్తున్న హెల్త్ సెక్రటరీ స్వప్న

చిలప్‌చెడ్(నర్సాపూర్): వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున చుట్టూ పక్కల పరిసరాల్లో, ఇంటి ఆవరణలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని హెల్త్ సెక్రటరీ విజయ స్వప్న అన్నారు. శుక్రవారం మండలంలోని బండపోతుగల్ గ్రామంలో డ్రై డే నిర్వహించి ఇంటింటికీ వెళ్లి నీటి నిల్వ ఉంటే జరిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో, పాత టైర్లు, డ్రమ్ములు, డబ్బాలు, తదితర వాటిలో నీటి నిల్వ ఉంచకూడదన్నారు. నీటి నిల్వ ఉంటే దోమలు చేరి అనేక రకాల వ్యాధులకు కారణమవుతాయన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్, అంగన్‌వాడీ టీచర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం అధికారులు, వైద్య సిబ్బంది ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. వెల్మకన్నెలో ఎంపీఓ కలీముల్ల, పంచాయతీ కార్యదర్శి ప్రవీన్‌రెడ్డి, సర్పంచ్ రాజేందర్, ఎంఎల్‌హెచ్‌పీ శివ, అంగన్‌వాడీ టీచర్లు ప్రవళి, అఖిల, ఏఎన్‌ఎం వైద్య సిబ్బంది పరిసరాలను పరిశీలించారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందిస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరంగా పని చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆమె శుక్రవారం పలువురు లబ్ధిదారులకు హైదరాబాద్‌లోని తన స్వగృహంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పాత విధానాన్ని కొనసాగించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

అల్లాదుర్గం(మెదక్): తాతల కాలం నుంచి వందల ఏళ్లుగా గ్రామాల్లో వంతుల వారీగా సేవలందిస్తున్న గ్రామ సేవకులు, నీరుడి పాత విధానాన్ని కొనసాగించాలని, మండల ఇస్నా గ్రామ సేవకులు శుక్రవారం తహసీల్దార్ తులసీరాం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షుడు బ్రహ్మం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా గ్రామాల్లో గ్రామ సేవకులు, నీరుడిలు వంతులు వారీగా గ్రామానికి సేవలందించారని, ఇప్పటివరకు వారికి ఇదే జీవనాధారం అయిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఓ 81 ప్రకారం వీరికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, జీవనోపాధి కోల్పోతున్నారని చెప్పారు. ప్రభుత్వం జీవోను వెంటనే సవరించి, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

కొల్చారం(నర్సాపూర్): బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న కార్వెడ్ స్వచ్ఛంద సంస్థ సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొంగోడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మంజుల ఆధ్వర్యంలో బాల్యవివాహాలు ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించమని అక్కడి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. బాలలందరినీ బడికి పంపి వారి భవిష్యత్‌కు బాటలు వేయాలని సూచించారు. బాలల హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సౌజన్య, కమ్యూనిటీ ఆర్గనైజర్ శంకర్, కారోబార్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులు తప్పనిసరి



నర్సాపూర్‌రూరల్: అద్మాపూర్‌లో రైతులతో నాట్లు వేస్తున్న వ్యవసాయ అధికారి అనిల్

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులు వరి సాగు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చిలప్‌చెడ్ మండలంలోని సోమక్కపేట్, రహీంగూడ గ్రామాల్లో వరి నాట్లు వేసే విధానాన్ని పరిశీలించి, రైతులకు వరిలో సమగ్ర పోషక యాజమాన్యంపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి నాటు వేసేటప్పుడు భాస్వరం పూర్తి మోతాదు, పోటాష్ సగం మోతాదులో వేసుకోవాలన్నారు. నత్రజని ఎరువులు మూడు దఫాలుగా వాడుకోవాలన్నారు. మూడోసారి సగం మోతాదులో పోటాష్ కలిపి వేసుకోవాలన్నారు. అదేవిధంగా వరి నాట్లు వేస్తున్న రైతులు వరి నారు కొనలు తుంచి నాట్లు వేయడం వల్ల భవిష్యత్‌లో కాండంతొలుచు పురుగు బారీన పడకుండా ఉండవచ్చన్నారు. పీఎస్‌బీ వాడుకోవాలని, డీఏపీ ఎరువులు తగ్గించుకోవడం వల్ల పెట్టుబడి తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈఓ భూపాల్, రైతులు బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పంటల సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఇన్‌చార్జ్ ఏఓ రాజేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో రైతులు సాగు చేస్తున్న వరి, పత్తిపంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వల్ల పంటలు పాడవకుండా పంటచేలలో నీరు నిల్వ ఉండకుండా రైతులు చూడాలన్నారు. పండ్ల తోటల పెంపకానికి ఉపాధిహామీ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని, ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ 90 శాతం సబ్సిడీపై రాయితీ, మొక్కలను అందజేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ మమత తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌రూరల్: మండలంలోని అద్మాపూర్ గ్రామంలోని పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. అధిక వర్షాలతో నాట్లు వేసిన పొలంలో నీరును కాల్వల ద్వారా తీసేయాలన్నారు.

పచ్చదనంతో పల్లెలు

చిన్నశంకరంపేట(మెదక్): హరితహారం మొక్కలు నాటి పల్లెలను పచ్చదనంతో తీర్చిదిద్దాలని ఎంపీపీ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీఓ వెంకటసాయ గౌడ్, ఈజీఎస్ ఏపీఎం వెంకటసాయ గౌడ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు చేపట్టాలని, దోమల నివారణ కోసం దోమల మందును పిచికారీ చేయాలని, సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ గిరిధర్‌రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు కృషి

మనోహరాబాద్(తూప్రాన్): ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఎంపీడీఓ యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జీడిపల్లి గ్రామంలో వీధుల్లో తిరిగి ఇంటి యజమానులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీనర్సయ్య పలు గ్రామాల్లో కూలిన ఇండ్లను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేఖ, నాయకులు తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ పరామర్శ



పాపన్నపేట(మెదక్): పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కుటుంబాన్ని మెదక్, గజ్వేల్, నారాయణఖేడ్‌ల మాజీ ఎమ్మెల్యేలు శశిధర్‌రెడ్డి, నర్సారెడ్డి, భూపాల్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఎమ్మెల్యే కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఇటీవలే అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. దీంతో ఆయనను కలిసి తమ సానుభూతిని తెలిపారు.

◆ సేవాలాల్ బాటలో నడువండి

పాపన్నపేట(మెదక్): గిరిజనులంతా సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడువాలని శ్రీరామ్‌రావు మహారాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నార్సింగి శివారులో నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఫూల్‌సింగ్, హీరాలాల్, సక్రునాయక్, ఎక్స్ ఎంపీటీసీలు మోహన్‌నాయక్, అమృతనాయక్, నాయకులు పాల్గొన్నారు.

◆ బోరుమోటార్ ప్రారంభం

చేగుంట(తూప్రాన్): మండలంలోని వడియారం గ్రామంలో బోరు మోటార్‌ను ఎంపీపీ శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఎంపీటీసీ లక్ష్మీరమేశ్, ఉప సర్పంచ్ గిరిగౌడ్, గ్రామ నాయకలు పాల్గొన్నారు.

◆ అరబిక్ స్కూల్ స్థలాన్ని కాపాడాలి



నర్సాపూర్ రూరల్: ఎన్జీఓస్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న అరబిక్ స్కూల్ స్థలాన్ని కాపాడాలని శుక్రవారం నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులకు నర్సాపూర్ మైనార్టీ నాయకులు, న్యాయవాది ఇక్బాల్ అలీ జాఫర్, నయీమ్ బేగ, రషీద్ వినతిపత్రం అందజేశారు.

◆ శిఖం భూముల్లో మొక్కల పెంపకం

శివ్వంపేట(నర్సాపూర్): శిఖం భూముల్లో మొక్కలను నాటాలని ఇరిగేషన్ డీఈ చిట్టిబాబు, ఎంపీడీఓ నవీన్‌కుమార్ అన్నారు. దశాబ్ది సంపద వనాల పెంపకం కోసం శుక్రవారం మండలంలోని ఎదుల్లాపూర్‌లోని తుర్కవనికుంట, కొత్తపేటలోని మల్కాభందం చెరువుల శిఖం భూములను వారు పరిశీలించారు.

◆ సుతారి సంఘం అధ్యక్షుడిగా నగరం నర్సింలు

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని హనుమాన్ సుతారి సంఘం అధ్యక్షుడిగా నగరం నర్సింలు ఎన్నికయ్యారు. శుక్రవారం మెదక్‌లో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షుడిగా మెరుగు మల్లేశం, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దుర్గేందర్, కోశాధికారిగా కిషన్, ఉప కోశాధికారిగా శేఖర్, సహాయ కార్యదర్శిగా మధులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కిషన్, నగరం మల్లేశం, కృష్ణయాదవ్, పెంటయ్య, పడమటి రాందేవ్, కాస యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

◆ తునికి ఎంజేపీలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికిగేట్ వద్ద గల ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులు కళ్ల ఇన్ఫెక్షన్‌తో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో శుక్రవారం మండల వైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఏఎన్ఎంర్వోఖ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్లు

మెదక్: జిల్లా కేంద్రంలో అన్ని వార్డుల్లో రోడ్లన్నీ గుంతల మయంగా మారాయి. శుక్రవారం బీజేపీ నాయకులు రాందాస్ చౌరస్తాలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు ప్రసాద్, రాష్ట్ర నాయకులు శివ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా నాయకులు నాగరాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్, ఓబీసీ పట్టణాధ్యక్షుడు భాను, పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇళ్ల పరిశీలన



నర్సాపూర్ రూరల్: నర్సాపూర్‌లో కూలిన ఇల్లును పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు



కొల్చారం(నర్సాపూర్): కూలిన ఇల్లును పరిశీలిస్తున్న అధికారులు

నర్సాపూర్ రూరల్: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు నర్సాపూర్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 33 ఇళ్లు పాక్షికంగా (కూలినట్లు) ధ్వంసమైనట్లు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. కూలిన కూలిన ఇళ్లను నర్సాపూర్ కమిషనర్ వెంకట గోపాల్, ఆర్ఐ ఫైసల్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు భిక్షపతి, అధికారులు, నాయకులు పరిశీలించారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలో పలు గ్రామాల్లో కూలిన ఇళ్లను ఆర్ఐ ప్రభాకర్ పరిశీలించారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 14 ఇళ్లు పూర్తిస్థాయిలో కూలినట్లు తెలిపారు.



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో..

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామంలో చాకలి గోపాల్, కోత్తూరి నర్సింలు ఇళ్లు గురువారం రాత్రి వర్షానికి కూలిపోయాయి. కాగా ఇళ్లు కూలిన సమయంలో వారు ఇంట్లోనే ఉన్నారు. వారికి ప్రాణాపాయం తప్పింది . లింగారెడ్డిపేట్‌లో రెండు ఇళ్లు కూలిపోయాయి.

'మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వండి'



ఎమ్మెల్యేతో బీఆర్‌ఎస్, ముదిరాజ్ నాయకులు

నర్సాపూర్: నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని చౌటి జగదీశ్వర్‌కు ఇవ్వాలని పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని శుక్రవారం కలిసి కోరారు. బీఆర్‌ఎస్, ముదిరాజ్ సంఘం నాయకులు దండు దశరథ్, శ్రీశైలం యాదవ్, రాంచందర్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నర్సింలు తదితరులు జగదీశ్వర్‌తో పాటు హైదరాబాద్ వెళ్లి ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు. చౌటి జగదీశ్వర్ సుమారు 20 ఏళ్ల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ కోసం పని చేస్తున్నారని, పార్టీ కోసం పని చేస్తున్న జగదీశ్వర్ కుటుంబానికి చైర్మన్ పదవి ఇవ్వాలని వారు ఎమ్మెల్యేని కోరారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న నాగరాజు

నర్సాపూర్: మిషన్ భగీరథ నీటి సరఫరా కాంట్రాక్ట్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో భగీరథ నీటి సరఫరా కాంట్రాక్ట్ పొందిన బూరట్నమ్మ, రాఘవ సంస్థల్లో సుమారు 630 మంది కార్మికులు పని చేస్తున్నారని చెప్పారు. కార్మికులకు మూడు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదన్నారు. ఈ రెండు సంస్థలలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని, సకాలంలో వేతనాలు ఇవ్వక పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరాలో భాగంగా పైప్‌లైన్ వెంట గ్రామాల్లో పర్యటించే సమయంలో కార్మికులకు సేఫ్టీ పరికరాలు ఇవ్వలేదని, రాత్రి పూట వారు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వని పక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట కార్మికులు బాబు, స్వామి, లక్ష్మణ్, శ్రీకాంత్, గోపాల్, దాసు తదితరులు ఉన్నారు.

అలుగు పారుతున్న చెరువులు



శివ్వంపేట(నర్సాపూర్): దొంతి గుండలమ్మ అలుగు వద్ద చేపలు పడుతున్న గ్రామస్తులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రంలో..

జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో వివిధ గ్రామాల్లోని చెరువులు అలుగు పారుతున్నాయి. కౌడిపల్లి మండలంలోని రాయిలాపూర్ పెద్ద చెరువుసైతం ఏడేళ్ల తర్వాత అలుగు పారుతుంది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



రాయిలాపూర్ చెరువు అలుగును తిలకిస్తున్న గ్రామస్తులు

తెగిన పటేల్ కుంట కట్ట

రామాయంపేట(మెదక్): భారీ వర్షాలతో మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామశివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న పటేల్ కుంట కట్ట శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా తెగిపోయింది. దీంతో పెద్ద ఎత్తున నీరంతా వృథాగా పోయింది. కట్టకింద వేసిన వరినాట్లు 30 ఎకరాల మేర వరదతో దెబ్బతిన్నాయని గ్రామ సర్పంచ్ శంకర్ తెలిపారు. వరద నీరు చెరువులో చేరడంతో కట్ట తెగిపోయిందని, వరి పంటలు కొట్టుకపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకొని సర్పంచ్, రైతులు చెరువువద్దకు వెళ్లి తెగిన కట్టను పరిశీలించి, అధికారులకు సమాచారం అందజేశారు. నీటిపారుదలశాఖ డీఈ శ్రీధర్, ఏఈ కుషాల్, ఎస్ఐ రంజిత్, కార్యదర్శి మహేందర్, సిద్ధరాంరెడ్డి, ఉప సర్పంచ్ శైలజ శివకుమార్, తదితరులు తెగిన కట్టను పరిశీలించారు.

దెబ్బతిన్న పంట పొలాలు

యావపూర్‌లో కుంటకు గండి

తూప్రాన్: మండలంలోని యావపూర్ గ్రామంలో శుక్రవారం కుంటకు గండి పడింది. సమీప పొలాలకు చెందిన రైతులు గమనించి సర్పంచ్ నర్సింహారెడ్డికి సమాచారం అందించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జేసీబీ యంత్రం ద్వారా గండిని పూడ్చివేశారు.



తూప్రాన్: యావపూర్‌లో ..



రామాయంపేట(మెదక్): తెగిన కుంట కట్ట